ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

మందమర్రి రూరల్, మార్చి23: సింగరేణి బొగ్గు గనుల్లో ప్రమాదాల నివారణపై కార్మికులకు యాజమాన్యం అవగాహన కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు సాంబారు వెంకట స్వామి, అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. రామకృష్ణాపూర్‌లోని యూనియన్ ఆఫీస్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఏరియా పరిధిలోని గనుల్లో ఇటీవల తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని.. కొందరు వాటిని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇక్కడ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, ఆర్గనైజర్ డీ సురేశ్, లింగాల రమేశ్, ఆయిందాల శ్రీనివాస్, ఆడర్స్, నాగరాజు, ఆమిన్, మహేందర్, నాగవెల్లి శ్రీధర్, సత్యనారాయణ, పంగ మల్లేశ్, సీనియర్ నేత సంజీవ్ ఉన్నారు.

పురాతన వంతెన కనుమరుగు

ఆధునిక యంత్రాలతో వంతెనను తొలగిస్తున్న రైల్వే శాఖ సిబ్బంది

మందమర్రి, మార్చి 23: మందమర్రి పట్టణానికి బాహ్య ప్రపంచానికి మధ్య వారధిగా 1974-75 సంవత్సరంలో కట్టురాళ్లు, డంగు సున్నంతో సింగరేణి యాజమాన్యం ఈ రైల్వే ఫ్లైఓవర్ వంతెనను నిర్మించింది. ఐదు దశాబ్దాలపాటు సేవలందించిన వంతెన కాలక్రమేణా వాహనాల రద్దీ పెరగడంతో ఇరుకుగా మారింది. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, అప్పటి ఎమ్మెల్యే బాల్క సుమన్ కృషితో నూతన వంతెన నిర్మాణానికి ₹27.05కోట్లు మంజూరు చేసింది. ప్రజల అవసరాలు, వాహనాల రద్దీ మేరకు రెండు వరుసల వంతెన నిర్మాణం చేపట్టి ఆనతి కాలంలోనే పూర్తి చేసింది. ఆరు నెలలుగా నూతన వంతెనపై నుంచి రాకపోకలు సాగుతున్నాయి. నూతన వంతెన నిర్మాణంతో పాటు మూడో రైల్వే లైన్ నిర్మాణం కోసం పురాతన వంతెనను కూల్చి వేయడం తప్పనిసరిగా మారింది. దీంతో గత రెండు రోజులుగా రైల్వేశాఖ సిబ్బంది అత్యాధునిక యంత్రాల సాయంతో వంతెన కూల్చివేత పనులు నిర్వహిస్తున్నారు. కాగా, సింగరేణి మందమర్రి ఏరియాలోని గనుల్లో ఉత్పత్తి అయిన బొగ్గును దక్షిణ భారతావనికి వెలుగులందించే థర్మల్ పవర్ స్టేషన్‌కు ఈ వంతెన మీదుగా బొగ్గును రవాణా చేశారు.

గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

చెన్నూర్ రూరల్, మార్చి 23: గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు చెన్నూర్ సీఐ దేవేందర్‌రావు తెలిపారు. చెన్నూర్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. చెన్నూర్ మండలం ఎర్రగుంటపల్లికి చెందిన జనగామ గట్టుమల్లు కొమ్మెర శివారులో రెండెకరాలు కౌలుకు తీసుకొని పత్తి పంట వేశాడు. అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో నిషేధిత గంజాయి సాగు చేస్తున్నాడు. సమాచారం మేరకు చేనులో గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ సుబ్బారావు ఉన్నారు.

నేడు వారసంత వేలం

తాండూర్, మార్చి 23: కొత్తపల్లిలోని వారసంత వేలంను సోమవారం నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని ఐబీ ఏరియాలో ప్రతి శనివారం నిర్వహించే వారసంతకు వేలం ఏర్పాటు చేస్తున్నామని, ఆసక్తి ఉన్నవారు రూ.25వేల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

పెంకుటిల్లు దగ్ధం

తాండూర్23: రేచిని గ్రామంలో దండె మల్లయ్యకు చెందిన పెంకుటిల్లు ప్రమాదవశాత్తూ దగ్ధమైంది. ఆదివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తూ ఇంటిలో నుంచి మంటలు రావడంతో సామగ్రి, నగదు కాలిబూడిదయ్యాయి. ఈ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అగ్నిమాపకశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాద స్థలాన్ని ఎస్ఐ కిరణ్‌కుమార్ పరిశీలించారు.

డంప్‌ను ఎత్తివేయాలి

బెల్లంపల్లి, మార్చి 23: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ముందు రైతు బజార్ స్థలంలో ఏర్పాటు చేసిన చెత్త డంప్‌ను ఎత్తివేయాలని బూడిదగడ్డ వాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బూడిదగడ్డ బస్తీలో ఆదివారం నిర్వహించిన బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపనకు వచ్చిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. చెత్తతో దుర్వాసన వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

సాంకేతిక విద్యతో ఉజ్వల భవిష్యత్

● విద్యాసంస్థల అభివృద్ధికి యాజమాన్యం కృషి ● సంస్థ డైరెక్టర్లు ఎల్‌వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు ● సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

సీసీసీ నస్పూర్: డైరెక్టర్‌కు పూలమొక్క అందజేస్తున్న శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్

సీసీసీ నస్పూర్, మార్చి23: సాంకేతిక విద్యతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సింగరేణి డైరెక్టర్లు ఎల్‌వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం రాత్రి సీసీసీ నస్పూర్‌లోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల 17వ వార్షికోత్సవ వేడుకలను కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించి, మాట్లాడారు. విద్యాసంస్థల అభివృద్ధికి సింగరేణి యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. యాజమాన్యం 2008 లో సీసీసీ నస్పూర్‌లో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసి కళాశాలలో అన్ని సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన విద్యనందిస్తున్నదని తెలిపారు. సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, మైనింగ్ ఇంజినీరింగ్ కోర్సుల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు సాధిస్తున్నారన్నారు. హరిత హారంలో భాగంగా విద్యార్థుల పుట్టిన రోజుల్లో దాదాపు 12,500మొక్కలు నాటి సంరక్షించడం సంతోషకరమన్నారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్, సేవాధ్యక్షురాలు ఉమారాణి, సింగరేణి ఎడ్యూకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్‌శ్రీదేవి, కరస్పాండెంట్ రాజేశ్వర్, ప్రిన్సిపాల్ నరసింహస్వామి ఉన్నారు.

అంకిత భావంతో పని చేయాలి

మందమర్రి, మార్చి 23: ఉద్యోగులందరూ అంకిత భావంతో పని చేసినప్పుడే నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించగలమని సింగరేణి డైరెక్టర్ (పీ అండ్ పీ) వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మందమర్రి ఏరియాలోని కేకేవోసీని ఆదివారం ఆయన సందర్శించారు. అధికారులతో కలిసి రివ్యూ పాయింట్ నుంచి పని స్థలాలను పరిశీలించారు. అనంతరం ఉత్పత్తి ఉత్పాదకతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కేకేవోసీ సందర్శనకు వచ్చిన డైరెక్టర్‌కు ఏరియా జీఎం జీ దేవేందర్ శాలువాతో సన్మానించి, పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్, ఎస్‌వోటూ జీఎం విజయప్రసాద్, కేకేవోసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా ఇంజినీర్ వెంకటరమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, అన్ని గనుల మేనేజర్లు ఉన్నారు.

సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లుకు మొక్క అందజేస్తున్న మందమర్రి జీఎం దేవేందర్

సైబర్ కేసు నమోదు

మందమర్రి, మార్చి 23: మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలో సైబర్ నేరగాళ్ల మోసానికి ఒక యువకుడు నగదును పొగొట్టుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రాజశేఖర్ ఆదివారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన యువకునికి గూగుల్‌లో రివ్యూ ఇస్తూ డబ్బులు సంపాదించవచ్చని ఇటీవల టెలిగ్రాంలో ఓ మెసేజ్ వచ్చింది. దీనిని సదరు యువకుడు దానికి సరే అనగా సైబర్ నేరగాళ్లు అతడిని దాదాపు 300మంది ఉన్న టెలిగ్రాం గ్రూప్‌లో యాడ్ చేశారు. ముందుగా కొన్ని డబ్బులు పంపించిన నేరగాళ్లు ఎక్కువ నగదు సంపాదించడానికి ఇన్వెస్ట్‌మెంట్ చేయమన్నారు. ఆశపడిన యువకుడు వాళ్లు చెప్పినట్లు ₹2.12లక్షల పెట్టుబడి పెట్టించారు. తర్వాత డబ్బులు డ్రా చేయడానికి ప్రయత్నించగా డ్రా కాలేదు. సైబర్ నేరగాళ్లను సంప్రదించినా ఫలితం లేకపోవడంతో మోసపోయానని గ్రహించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

హైలెవల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

వేమనపల్లి: వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

వేమనపల్లి, మార్చి 23: చామనపల్లి నుంచి కుప్పపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి ఆదివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రూ.1.93కోట్లతో హైలెవల్ వంతెన నిర్మాణ చేపడుతున్నామన్నారు. వేమనపల్లికి జూనియర్ కళాశాల మంజూరైందని, త్వరలోనే పనులను ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం 23మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్‌కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సయ్యద్ సాబీర్‌అలీ, తహసీల్దార్ రమేశ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నెన్నెల, మార్చి 23: మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారంలబ్ధిదారులకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు గట్టు మల్లేశ్, నేతలు తోట శ్రీనివాస్, హరీశ్‌గౌడ్, బానేష్, తిరుపతిరెడ్డి ఉన్నారు.

నేడు కేపీఎల్ ఫైనల్

కౌటాల, మార్చి 23: మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో కేపీఎల్ (కౌటాల ప్రీమియర్ లీగ్) సీజన్-1 ఫైనల్ పోటీ సోమవారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫైనల్‌లో ప్లేయర్ పంప్ గేమ్ ఛేంజర్స్- ఎస్ఎన్‌టీఎన్ సూపర్ కింగ్స్ టీంలు పోటీ పడనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.లక్ష, రెండో బహుమతి రూ.50వేలతో పాటు షీల్డ్‌ను అందించనున్నట్లు చెప్పారు. లీగ్ నిర్వహణకు సహకరించిన ప్రతిఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అ'పూర్వ' సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మందమర్రి, మార్చి 23: పట్టణంలోని ఆదర్శ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల (2009-10లో ఎస్సెస్సీ బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 15ఏండ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతా రోజంతా సందడి చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని మురిసిపోయారు. ఒకరినొకరు యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఇక్కడ ఉపాధ్యాయులు భీంరెడ్డి సమ్మిరెడ్డి, ఎడ్ల శంకర్, కొట్టె రాజు, సాంబమూర్తి, కుమార్, కళావతి, స్వరూపారాణి, సత్యం, తదితరులు ఉన్నారు.

పోరాటయోధుడు భగత్‌సింగ్

- పలు చోట్ల వర్ధంతి వేడుకలు
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

శ్రీరాంపూర్: పట్టణంలో ర్యాలీ తీస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

రెబ్బెన, మార్చి 23: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లో గల ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు విప్లవసూర్యుడు, స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఇక్కడ నాయకులు శేషు, జూపాక రాజేశ్, కిరణ్‌బాబు, రవి, రారాజు, మురహరిరావు, కొడూరి రమేశ్, మోహన్‌రావు, శంకరయ్య, అంజయ్య, అశోక్, సాగర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మార్చి 23: జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో ఆదివారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, నాయకులు కోటేశ్వర్ అయ్యుబ్‌ఖాన్, తాజ్, హాస్టల్ నాయకులు అక్షిత, చాందిని, ప్రేరణ, శివాంజలి, ప్రవళిక, నాగిని, సృష్టి, సంజన, పల్లవి, నాగేశ్వరి, తదితరులు ఉన్నారు.

ఆసిఫాబాద్ టౌన్, మార్చి23: ఏఐఖైఎఫ్ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక తహసీల్ కార్యాలయ సమీపంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని నిర్వహించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఏఐఖైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరు చిరంజీవి డిమాండ్ చేశారు. ఇక్కడ జిల్లా నాయకులు కొదురుపాక మహేశ్, బావునే వికాస్, వర్కోలు రాకేశ్, గోగుల మల్లికార్జున్, టేకం అంజు, ధర్మి రాకేశ్ ఉన్నారు.

హాజీపూర్, మార్చి 23: నేటి యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని భారత ఐక్యవిద్యార్థి ఫెడరేషన్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం గుడిపేటలోని మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో భగత్‌సింగ్, గురు సుఖ్‌దేవ్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఇక్కడ విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

భగత్‌సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

నస్పూర్, మార్చి 23: మంచిర్యాల జిల్లా కేంద్రంలో భగత్‌సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, మనోహర్ పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాలలో వారు మాట్లాడారు. స్వాతంత్ర కోసం బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్‌సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తే యువత, విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిగా ఉంటుందన్నారు. ఇక్కడ నేతలు వంశీ, మాధవి, చైతన్య, స్వరూప, భవానీ, అంజలి, సునీత ఉన్నారు.

శ్రీరాంపూర్, మార్చి 23: శ్రీరాంపూర్ కాలనీలో భగత్‌సింగ్, రాజ్‌గురు సుకదేవ్ వర్ధంతి సభ నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్‌లో నేతలు, కార్యకర్తలు కటిక దుకాణం సెంటర్ నుంచి శ్రీరాంపూర్ కాలనీ బస్‌స్టాండ్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఇక్కడ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కే శంకర్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకలదాసు, రేగుంట చంద్రశేఖర్, కొట్టే కిషన్‌రావు, చిలుక రాంచందర్, కోడి వెంకటేశం, సంఘం సదానందం, పూజారి రామన్న, బొడ్డు లచ్చన్న, సందీప్, సురేశ్, మహేశ్, రాకేశ్, సంపత్, మహేందర్‌రెడ్డి ఉన్నారు.

రక్తదాన శిబిరం

నస్పూర్, మార్చి 23: భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం మంచిర్యాలోని ప్రభుత్వ దవాఖానలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పది మందికి పైగా కార్యకర్తలు రక్తదానం చేశారు. ఇక్కడ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్, నాయకులు రాజ్‌కుమార్, జయప్రకాశ్, అభినవ్, మహేశ్, సూర్య, ప్రకాశ్, తదితరులు ఉన్నారు.

రెబ్బెన/ఆసిఫాబాద్ టౌన్: భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నస్పూర్: రక్తదానం చేస్తున్న నాయకులు

నియోజకవర్గ అధ్యక్షుడిగా నారాయణగౌడ్

లక్షెట్టిపేట, మార్చి 23: బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడిగా మోత్కూరి నారాయణ గౌడ్‌ను సెంట్రల్ కమిటీ కోఆర్డినేటర్ నసాని రాంచందర్, జోనల్ ఇన్‌చార్జి కాదసి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక చార్వాక మీటింగ్‌హాల్ నిర్వహించిన సమావేశంలో జాతీయ కమిటీ కోఆర్డినేటర్ రాంజీ గౌతమ్ ఆదేశాలతో నారాయణగౌడ్‌ను ఎన్నుకున్నారు. ఇక్కడ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజు, ఎలక్షన్ కమిటీ మెంబర్ సిరాజొద్దీన్ ఉన్నారు.

చెన్నూర్‌లో ఎమ్మెల్యే పర్యటన

చెన్నూర్ రూరల్, మార్చి 23: చెన్నూర్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదివారం మార్నింగ్ వాక్ నిర్వహించారు. పలు కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొమ్మెర, గంగారం గ్రామాల్లో సీసీ రోడ్లు, పొక్కూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అభయారణ్యాన్ని పరిశీలించిన జడ్జి

జడ్జి ప్రమీలకు పూలమొక్క అందజేస్తున్న అటవీశాఖ అధికారులు

జన్నారం, మార్చి 23: ఇందన్‌పెల్లి రేంజ్‌లో పులుల అభయారణ్యాన్ని ఆదిలాబాద్ జిల్లా సివిల్ కోర్టు జూనియర్ జడ్జి ప్రమీల కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించారు. అడవుల అభివృద్ధికి చేపడుతున్న పనులు, పర్యావరణ సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, వన్యప్రాణుల సంరక్షణ, వేసవిలో తాగునీటి ఎద్దడికి తలెత్తకుండా తీసుకుంటున్న ఏర్పాట్ల గురించి ఎఫ్ఆర్వో కారం శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు.

అటవీ జంతువులను హతమార్చిన కేసులో ఒకరి అరెస్ట్

కౌటాల, మార్చి 23: అటవీ జంతువులను హతమార్చిన కేసులో మండల కేంద్రానికి చెందిన గౌత్రె శివరాంను అదుపులోకి తీసుకున్నామని ఎఫ్ఆర్వో ఇక్బాల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శివరాం ఇంట్లో సోదాలు చేయగా, లభ్యమైన అటవీ జంతువుల మాంసాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

విద్యార్థినులకు కళ్ల ద్దాల పంపిణీ

బెల్లంపల్లి, మార్చి 23: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదివారం కళ్ల ద్దాలు పంపిణీ చేశారు. ఇక్కడ పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఆర్బీఎస్‌కే వైద్యులు అనిత, అప్తామాలజిస్ట్ యశ్వంత్ పాల్గొన్నారు. బూడిద గడ్డ బస్తీలోని భూలక్ష్మి మహాలక్ష్మి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు పంపిణీ చేశారు. మాజీ కౌన్సిలర్ తల్లి యశోద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనుమానితుల ఇండ్లలో తనిఖీలు

కన్నెపల్లి, మార్చి 23: వెంకటాపూర్ గ్రామంలో నకిలీ విత్తనాలు ఉన్నాయనే సమాచారం మేరకు ఎస్ఐ గంగారాం ఆదివారం సిబ్బందితో కలిసి కొందరు అనుమానితుల ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు నిల్వ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

మాజీ కౌన్సిలర్‌కు పరామర్శ

బెల్లంపల్లి, మార్చి 23: మాజీ కౌన్సిలర్ చిట్యాల మధును మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదివారం పరామర్శించారు. మధు తల్లి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, హన్మాన్‌బస్తీలోని వారి ఇంటికెళ్లి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అనసూర్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఇక్కడ మున్సిపల్ మాజీ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ, నాయకులు ఎరుకుల సుందర్‌రావు, గద్దల ధర్మందర్, రేవెల్లి విజయ్‌కుమార్, కాంపల్లి రాజం, ఏలూరి వెంకటేశ్ ఉన్నారు. తర్వాత బూడిద గడ్డబస్తీలో జరిగిన బొడ్రాయి తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తర్వాత బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ మాజీ కౌన్సిలర్ రాజనాల కమల, టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నేత రమేశ్ ఉన్నారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

తాండూర్, మార్చి 23: మండల కేంద్రంలో ఎలుక రాంచందర్ శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు బెల్లం పల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయనను ముస్లింలు సన్మానించారు. ఇక్కడ దత్తు మూర్తి, దత్తత్రేయ రావు, పురుషోత్తంగౌడ్, చంద్రశేఖర్, అబుసాదు, చింటు ఉన్నారు.

రంజాన్ తోఫాల పంపిణీ

తోఫాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

సీసీసీ నస్పూర్, మార్చి 23: నస్పూర్ పట్టణంలో ముస్లిం కుటుంబాలకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఆదివారం రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇక్కడ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మున్సిపల్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

కవితా పోటీల్లో సత్తా

రవికుమార్‌ను సన్మానిస్తున్న కళావేదిక వైర్మన్

మందమర్రి రూరల్, మార్చి 23: అంతర్జాతీయ కవిత దినోత్సవం, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం (ఆంధ్రప్రదేశ్)లో నిర్వహించిన కవితాపోటీల్లో పాన్సారం గ్రామానికి చెందిన కాపురపు రవికుమార్‌కు ప్రథమ స్థానం దక్కింది. ఆంధ్ర ప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ తెలుగు అసోసియేషన్ ఆఫ్షనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ భీమన్న, సా